:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (27.10.2020)

**01.** పల్లవి : రామభద్ర రారా శ్రీ రామచంద్ర రారా ।
తామరసలోచన సీతా సమేత రారా ॥ ॥ రామభద్ర ॥

**02.** అనుపల్లవి : ముద్దు ముద్దుగారగ నవ మోహనాంగ రారా ।
నిద్దంపు చెక్కిళ్ళ వాడ నీరజాక్ష రారా ॥ ॥ రామభద్ర ॥

**03.** చరణం : చుంచు రవిరేఖతో నీ సొంపుచూతు రారా ।
పంచదార చిలక నాతో పలుకుదువు రారా ।
పట్టరాని ప్రేమ నా పట్టుగొమ్మ రారా ।
గట్టిగా కౌసల్య ముద్దుపట్టి వేగ రారా ॥ ॥ రామభద్ర ॥

**04.** చరణం : నిన్ను మానలేనురా నీలవర్ణ రారా ।
కన్నుల పండువుగా కందు కన్నతండ్రి రారా ।
అందెలు మువ్వల చేత సందడింప రారా ।
కుందనపు బొమ్మ ఎంతో అందగాడ రారా ॥ ॥ రామభద్ర ॥

**05.** చరణం : ముజ్జగములకునాది మూలబ్రహ్మ రారా ।
గజ్జల చప్పుళ్ళు ఘల్లు ఘల్లుమన రారా ।
సామగానలోల నా చక్కనయ్య రారా ।
రామదాసునేలిన భద్రాద్రివాస రారా ॥ ॥ రామభద్ర ॥

- - -